# ట్రాన్స్‌ఫర్ పాలసీపై సర్కిల్ యూనియన్ వివరణ

కార్పోరేటు ఆఫీసు ట్రాన్స్‌ఫర్ పాలసీ అమలు చేయాలి అనేది సర్కిల్ యూనియన్ వైఖరి. సర్కిల్ యూనియన్ వైఖరి స్పష్టము చేయుచూ ది: 16.01.2018న మరియు ది: 26.01.2018న సర్కిల్ మేనేజ్‌మెంట్‌కు లేఖ వ్రాయుట మరియు వాటిని సర్కిల్ యూనియన్ వెబ్‌సైటులో పెట్టుట జరిగినది.

ఈ దిశగా సర్కిల్ యూనియన్ డెలిగేషన్ (CS-ACS-HQ.org, Secretary, Treasurer) సర్కిల్ మేనేజ్‌మెంట్ తో దశల వారీగా చర్చలు జరుపుట జరిగినది.

**సర్కిల్ మేనేజ్‌మెంట్ వైఖరి:-** కార్పోరేటు ఆఫీసు ట్రాన్స్‌ఫర్ పాలసీ మొత్తంగా గాని, లేక సర్కిల్ ఆఫీసు పాలసీ గాని ఏదో ఒకటి మాత్రమే అమలు చేయబడును. దానిలోకొంత భాగం, దీనిలో కొంతభాగం అమలు చేయటం కుదరదు అని స్పష్టం చేయుట జరిగినది.

**కార్పోరేటు ఆఫీసు ట్రాన్స్‌ఫర్ పాలసీ అమలు- ఉత్పన్నమగు పరిస్థితులు:-**

ఎ) రూరల్ / అర్బన్ ప్రాంతములు సర్కిల్ హెడ్ ద్వారా నోటిఫై చేయవలయును.

బి) రూరల్ / అర్బన్ నోటిఫై చేసే క్రమములో -5000 జనాభా కలిగిఉండి, 25% పాపులేషన్ నాన్ అగ్రికల్చర్ (వ్యవసాయం చేయనివారు) గా ఉన్నచో ఆ ప్రాంతమును అర్బన్ ప్రాంతముగా నోటిఫై చేయబడును. ఇది 2011 సెన్సెస్ ప్రకారము రూరల్ / అర్బన్ గా డిక్లేర్ చేయుటకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకములు.

సి) ఈ ప్రక్రియ ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా జరుగును. పై సమాచారము ఆయా కలెక్టర్ ఆఫీసుల వెబ్‌సైటులలో అందరికి అందుబాటులో ఉండును.

డి) ఈ పద్ధతిని అనుసరించి- ప్రస్తుతము గ్రామీణ ప్రాంతములు (ట్రాన్స్‌ఫర్ లిస్టులలో) గా ఉన్న రూరల్ ప్రాంతములన్నియు అర్బన్ ప్రాంతములు అగును/ మారును.

ఇ) 55 సం॥లు నిండిన వారికి మరియు మహిళలకు గ్రామీణ ప్రాంతములకు / అన్ పాపులర్ ప్రాంతములకు మాత్రమే ట్రాన్స్‌ఫర్స్ ఉండవు కాని, అర్బన్ ప్రాంతములకు ఉండును.

పై పరిస్థితులను అనుసరించి కార్పోరేటు ఆఫీసు పాలసీ అమలు చేసిన లేక సర్కిల్ ఆఫీసు పాలసీ అమలు చేసిన ట్రాన్స్‌ఫర్స్ అనివార్యము. కార్పొరేటు ట్రాన్స్‌ఫర్ పాలసీలోని క్లాజ్-యఫ్ వర్తించదు.

**పై అంశములు అన్నియు పరిగణలోనికి తీసుకున్న పిదప సర్కిల్ యూనియన్ ముందున్న ఆప్సన్స్ ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) కార్పోరేటు ఆఫీసు ట్రాన్స్‌ఫర్ పాలసీ - 3 సం॥ల టెన్యూర్ / కాలవ్యవధి. **లేదా**

2) సర్కిల్ ఆఫీసు ట్రాన్స్‌ఫర్ పాలసీ - 2 సం॥ల టెన్యూర్ / కాలవ్యవధి.

ఈ రెండింటిలో ఏదో ఒకటి అమలు చేయవలసిన పరిస్థితి. ప్రయోజనము లేనపుడు 2 సం॥ల కాలమును 3సం॥లుగా చేయుట కుదరని పరిస్థితి.

పై విషయములు అన్నియు సర్కిల్ మేనేజ్‌మెంట్ సవివరముగా సర్కిల్ యూనియన్స్‌కు తెలియజేయుట జరిగినది. రెండు యూనియన్స్ అభిప్రాయములు తీసుకున్న మేనేజ్‌మెంట్ తన నిర్ణయమును 2018-19 సం॥ము పాలసీగా ఆర్డర్స్ విడుదల చేయుట జరిగినది.

కీలకమైన అంశము ఏమనగా NFTE డిమాండ్ మేరకు కార్పోరేటు పాలసీ అమలు చేయుటకు, రూరల్ / అర్బన్ ప్రాంతములు నోటిఫై చేయుటతో పాటు వివిధ అంశములు నిర్ధారించుటకు సర్కిల్ మేనేజ్‌మెంట్ ద్వారా ఒక కమిటీ నియమించబడును. దానిలో రెండు రెండు గుర్తింపు పొందిన యూనియన్స్ మెంబర్సు గా ఉండును.

అన్నిజిల్లా యూనియన్స్ మరియు అన్ని స్థాయిలలో వారు అందరు పై అంశములు అన్నియు పరిగణలోనికి తీసుకొని గమనించవలయును. దీనిపై పూర్తి స్థాయి చర్చ త్వరలో జరగబోవు సర్కిల్ కార్యవర్గ సమావేశములలో ఉండును. ఏకాభిప్రాయము లేక మెజారిటీ అభిప్రాయములు పరిగణలోనికి వేసుకొని సర్కిల్ యూనియన్ జాయింట్ కమిటీ ముందు ఉంచి చర్చించి ముందుకు సాగును అని తెలియపర్చుచున్నాము.

ధన్యవాదములతో....

**(సిహెచ్. చంద్రశేఖరరావు)**

**సర్కిల్ కార్యదర్శి**